RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి147 పేజీలు 04బుధవారం12నవంబర్2025

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

# ఇందిరమ్మ ఇళ్లకు రూ.202కోట్లు

## ఇండ్ల లబ్ధిదారులకు బిల్స్ రిలీజ్

**మన సాక్షి గొంతుక డెస్క్** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈ వారం బిల్స్ రిలీజ్ చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారంలో రూ.202.90 కోట్లను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.ఇండ్ల నిర్మాణ పనుల దశలను బట్టి విడుదల చేయాల్సిన బిల్లు మొత్తాలను ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియలో భాగంగా ఈనెల 11వ తేదీ నాటికి పురోగతి సాధించిన మేరకు 18,247 మంది లబ్ధిదారులకు బిల్లులను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ వారం లబ్ధిదారులకు చేసిన చెల్లింపుల్లో బేస్‌మెంట్ లెవల్ నిర్మాణాలు 4,615, రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) అయినవి 8,517, శ్లాబ్ వేసిన 5,115 ఇండ్లు ఉన్నాయని వివరించారు.





# అప్పుడు ఛీ ఛీ.. ఇప్పుడు భలే భలే”

**మన సాక్షి గొంతుక డెస్క్** గత వైకాపా పాలనులో పారిశ్రామికమేత్తలను బెదిరియిచడయితో వారు పారిపోయారు. ఒకుప్పుడు ఏపీ అంటే ఛీ ఛీ అనేవాళ్లు.. ఇప్పుుడు ఏపీ అంటే భలేభలే అయిటున్నారు. గూగుల్ లాయిటి సయిస్థలు ఏపీకి వస్తున్నాయి. లక్షా నలభై వేల కోట్లు గూగుల్ ద్వారా మొుట్టుబడులు వస్తుున్నాయి.” అని చయిద్రుబాబు అన్నారు.ఇయిటికో పారిశ్రామికమేత్త ఉయిడాలనేది తమ లక్ష్యముని...ఈ ఏడాది లక్ష మంది మహిుళలును వ్యముస్థాపకులుగా తీర్చిదిద్దుతాముని సీఎం చయిద్రబాబు అన్నారు

# జాకీ చాన్ మరణం పై వార్తలు..

## పూర్తి ఆరోగ్యంతో జాకీచాన్..



**మన సాక్షి గొంతుక డెస్క్** జాకీచాన్ ప్రస్తుతం 71 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ ఈయన చాలా ఆరోగ్యంగా ఉన్నారు. ఇలా ఆరోగ్యంగా ఉన్న ఈయన హాస్పిటల్ బెడ్ పై ఉన్నటువంటి ఒక ఫోటోని సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ.. నేడు ప్రపంచంలోనే అత్యంత ప్రియమైన వ్యక్తి,కుంగ్ ఫూ ఆటగాడు జాకీచాన్ మరణించారు అంటూ ఈ ఫోటోని సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇలా ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఎంతో మంది అభిమానులు స్పందిస్తూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫేస్ బుక్ ఎందుకని జాకీ చాన్ ను చంపాలనుకుంటుంది అంటూ నెటిజన్లు విభిన్న రీతిలో స్పందిస్తూ కామెంట్లు చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు

**మన సాక్షి గొంతుక డెస్క్** మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భారీగా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి మధ్యాహ్న భోజనం పథకంలో చేపలు ఆహారం అమలయ్యేలా చూస్తామని స్పష్టంచేశారు. చెరువు వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అందరి సహకారంతో రాష్ట్రంలో మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



మన సాక్షి గొంతుక డెస్క్ పది రోజుల వరకు రాష్ట్రాన్ని తడిచి ముద్ద చేసిన వర్షాలు తగ్గాయనే లోపే చలి పంజాతో రాష్ట్రాన్ని వణికిస్తుంది. గత రెండు రోజులుగా చలి తీవ్రరూపం దాల్చడంతో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.రాష్ట్రంలో రాబోయే మూడు రోజులు ఉష్ణోగ్రతలు మరింత తక్కువగా ఉంటాయని పేర్కొంది. చలి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## ప్రతి కుటుంబానికి రూ. 15,000

మన సాక్షి గొంతుక డెస్క్ మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అందలో ఇళ్లు మునిగిపోయిన బాధిత కుటుంబాలకు రూ. 15వేల చొప్పున సాయం అందించడం కూడా ఉంది. వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 12.99 కోట్లను విడుదల చేస్తున్నట్టుగా తెలిపింది




# బీజాపూర్ ఎన్‌కౌంటర్

## ఆరుగురు మావోయిస్టుల మృతి

**మన సాక్షి గొంతుక డెస్క్** చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు బీజాపూర్ నేషనల్ పార్క్ ఏరియాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృత్యువాత పడ్డారు.

# అమెరికాలో చదువుకోండి

**మన సాక్షి గొంతుక డెస్క్** విదేశాలకు చెందిన విద్యార్థులు అమెరికా లో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు.ట్రంప్ మాట్లాడుతూ.. ‘విదేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనమవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్న’ అని వ్యాఖ్యానించారు.



# నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్



**మన సాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణాపూర్ :** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఒకటో వార్డు అల్లూరి సీతారామరాజు నగర్ లో సోమవారం సాయంత్రం మంచిర్యాల డిసిపి, బెల్లంపల్లి ఏసీపి, మందమరి సీఐ, ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన డయల్ 100 కి ఫోన్ చేయాలని వాహన దారులు అందరు కూడా క్రమంగా హెల్మెట్ ధరించాలని వాహనానికి సంభందించిన పత్రాలు అన్ని కూడా ఉంచుకోవాలని అన్నారు అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇతర రాష్ట్రాల ప్రజలకు ఇల్లు కిరాయికి ఇస్తే వారి యొక్క ఆధార్ కార్డు పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని ఇచ్చిన తర్వాతే వారి గురించి తెలుసుకొని వారికి ఇల్లు అద్దెకు ఇవ్వాలని ఎవరైనా గంజాయి విక్రయించిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా పాత నేర చరిత్ర కలిగిన అందరికీ కూడా కౌన్సిలింగ్ నిర్వహించారు యువత మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని పాత నేరస్తులు మంచి ప్రవర్తనతో మెలగాలని పాత నేరస్తుల మీద పోలీసుల నిఘా ఎప్పుడు ఉంటుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు, దేవపూర్ ఎస్సై గంగారం, మరియు పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు



## చెరువు కు గండికోట్టిన గుర్తు తెలియని వ్యక్తులు...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 11 హైదరాబాద్ నార్లాపూర్ గ్రామంలోని భోగికుంట చెరువుకు సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టారు. దీంతో ఆ నీటి ప్రవాహం భోగి మొగిలి అనే రైతు పంటచేలు మీదుగా ప్రవహించడంతో ఆ రైతుకు చెందిన రెండు ఎకరాల వరి పత్తి నీట మునిగాయి. మంగళవారం ఉదయం పంటచేలు వద్దకు వెళ్లిన రైతు తన పంట నీటి మునగడం చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయంలో చెరువుకు గండి కొట్టడం పంట మొత్తం నీట మునగడం తో రైతు దిక్కుతోచని స్థితిలో పరకాల పోలీసులను ఆశ్రయించాడు. ఈ సందర్భంగా భోగి మొగిలి అనే రైతు మాట్లాడుతూ తన పంట నీట మునగడా నికి కారకులైన వ్యక్తులను పట్టుకొని ఆ వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకొని తనకు పంట నష్ట పరిహారం కట్టించాలని రైతు డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతు వెంట ఆ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణపూర్తి

**మన సాక్షి గొంతుక గోదావరిఖని**రామగుండం షాపింగ్ కాంప్లెక్స్ పైకప్పు (షెడ్) నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ నిర్మాణ పనులను స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " రైల్వేస్టేషన్ ఏరియా లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో బాగంగా గదుల నిర్మాణం పూర్తి అయినవఅని, షెడ్ నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి అని, ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో స్థానిక చిన్న వ్యాపారులు మరియు ప్రజలు హర్షిస్తున్నారని, ఈ నిర్మాణంకు ప్రత్యేక శ్రద్ధతో సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ మరియు మున్సిపల్ ఇంజనీర్లకు, అధికారులకు కృతజ్ఞతలని, వీలైనంత త్వరితగతిన నిర్మించాలని, నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్ ని కోరడమైదని " అన్నారు.



## కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి స్వామివారికి ప్రీతికరమైన రోజు మంగళవారం భక్తులు పోటెత్తారు.ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. లడ్డూ ప్రసాదం కౌంటర్ ఒకటే ఉండటంతో అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టి తీవ్ర ఇబ్బంది పడ్డారు.పార్కింగ్ స్థలం సరిపోక రోడ్డు పై వాహనాలు నిలపడటం తో ఇబ్బంది పడినట్లు భక్తులు తెలిపారు. అలాగే ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతం పలువురు

## ఎమ్మెల్యేలపై కేసు నమోదు...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 11 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల ప్రవర్తన నియామవళి ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య రామచంద్రనాయక్ రాందాస్ పై మధురానగర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్ మెతుకు ఆనంద్ పై బోరబండ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవరించినట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని గౌరవించాలని వారు సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వచ్చిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## యువత ఆధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలి.



**మన సాక్షి గొంతుక గోదావరిఖని** ఆధ్యాత్మిక, సామాజిక సేవలే ఆత్మ విశ్వశాన్ని పెంపోందిస్తాయి...ఆత్మ విశ్వసం సడలితే ఓటమి ప్రారంభమైనట్లే... అదే ఆత్మ విశ్వసం మనలో నిబ్బరంగా ఉంటే విజయం మనల్ని వరించినట్లే అని పలికిన యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అమూల్యమైన పలుకులు నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలంటే,ముందు యువత ఆధ్యాత్మిక చింతన అలవార్చుకోవాలి. అలాగే సామాజిక సేవలలో ముందుండాలి. ఉన్నత విద్యను అభ్యసించిన వారు, యుక్త వయస్సు కు వచ్చిన యువతీయువకులు కొన్ని సందర్భాలలో ఆత్మ విశ్వశాన్ని కోల్పోయి, మధ్యానికి, మత్తు పదార్థాలకు, పబ్ లకు అలవాటు పడి వారి జీవిత పరమార్ధం ఏమిటో? తెలుసుకోలేకపోతున్నారు.విటన్నిటికీ కారణం చరవాణి, సోషల్ మీడియా, వాట్సాప్. కార్పొరేట్ విద్యా వ్యవస్థ. చాలా మంది యువతీ యువకులు ఇష్టం వచ్చినట్లు జీవిస్తూ, గురు, మర్యాదలు ఇవ్వడం లేదు. ఒక్క రకమైన ఉద్రేకానికి గురవుతున్నారు. వారు ఎంచుకున్న రంగములో కష్టపడి సాధించాలనే దృక్పధన్ని, ఆత్మ విశ్వశాన్ని కోల్పోతున్నారు. సరి అయినా ఉద్యోగాలు దొరకాక ఆత్మ విశ్వశాన్ని కోల్పోయి ఇతరుల మీద అబండాలు వేస్తున్నారు.విటన్నిటిని యువత అధికమించి ముందుకు సాగాలంటే వారు ఆత్మ విశ్వాసం తో ఉంట్టు ఆధ్యాత్మిక చింతన అలవార్చుకొని, సామాజిక సేవలను అందిస్తే, మనస్సు ప్రశాంతతో పాటు అనేక మంది కష్టాలు, బాధలు, సమస్యలు తెలుస్తాయి. అప్పుడు వారందరి కంటే మనం బాగానే ఉన్నాము అనే ఆలోచన వస్తుంది. తద్వారా ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతాము. ప్రతి ఒక్క యువత చలికాలం లో ప్రారంభం అయ్యే కలియుగ దైవం శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తే జీవితంలో ఓపిక, సహనం, గురు మర్యాదలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. శ్రీ అయ్యప్ప మండల దీక్ష 41 రోజుల కాల వ్యవది లో గురువులు అనేక ఆధ్యాత్మిక విషయాలు తెలియజేస్తారు. అయ్యప్ప దీక్ష తీసుకున్నపటి నుండి ప్రతి రోజు ఉదయం వేకువ జామున బ్రహ్మ ముహూర్తమున లేచి,మనం ఉన్న గదులను శుభ్రం చేసుకొని, చల్లి నీళ్లతో స్నానం చేసి పూజ చేయడం,గుడికి వెళ్లడం ఓపికగా శ్రీ అయ్యప్ప శరణలు చదవడం, పడి పూజలకు వెళ్లడం, భజనాలలో పాల్గొనడం, సాత్విక శాఖహర భోజనం ఒక్క పూట బిక్షగా తీసుకోవడం, అల్పాహారం తీసుకోవడం ఇలా ప్రతిదీ మానవాళి ని మహోన్నత్తునిగా చేసే నియామవాలి వల్ల మనలో మార్పు తప్పకుండ వస్తుందని ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ తెలిపారు...

## తెలంగాణ సాహిత్యలోకానికి కెరటం,



**మన సాక్షి గొంతుక గోదావరిఖని**గోదావరిఖని పట్టణం.ప్రజల మనసులను కదిలించిన గాయకుడు అందెశ్రీ గారి మరణం పట్ల లోతైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు గట్ల రమేష్ గారి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో, కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా బొంతల రాజేష్, గట్ల రమేష్ గార్లు మాట్లాడుతూ అందెశ్రీ గారు తెలంగాణ గీతంతో ప్రజల్లో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించారు. ఆ గొంతు తెలంగాణ ఆవిర్భావానికి ప్రాణం పోసింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎల్లప్పుడూ కళాకారులను, ప్రజల భావజాలాన్ని కాపాడుతుంది",వారు లేని లోటు తెలంగాణ సమాజంలోనే కాదు, యావత్ సాహిత్య లోకానికి తీరని లోటని,వారు ఏ లోకంలో ఉన్నా, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబ సభ్యులకు రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామనిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, పాతపెల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, నాయకులు ఎండీ. ముస్తఫా, తిప్పారపు శ్రీనివాస్, ఈదునూరి హరిప్రసాద్, బొమ్మక రాజేష్, ధూళికట్ట సతీష్, కౌటం సతీష్, దాసరి సాంబమూర్తి, కొప్పుల శంకర్, బాలరాజ్ కుమార్, దొంత శ్రీనివాస్, పంజా శ్రీనివాస్, జెట్టి రమేష్, చెరుకు బుచ్చిరెడ్డి,ఇండ్ల ఓదెలు, కళ్యాణి సింహాచలం, కుంట సది, చొప్పరి శ్రీనివాస్, బూర్ల శ్రీనివాస్, మాలెం మధు, సమ్మెట స్వప్న, దొంతుల కిరణ్, ఆడెపు దశరధం, నాగభూషణం, గుండేటి శంకర్, సన్నీ భాయ్,కెంగర్ల కుమార్, ఫజల్ బేగ్, సిరాజ్, కనుకుంట్ల అశోక్,ఆడెపు రవి, పాతపెల్లి మల్లయ్య, అడప కృష్ణ, పులి రమేష్, సొల్లు రామస్వామి, మరియు యువకులు, బీసీ విభాగం కార్యకర్తలు పాల్గొని, అందెశ్రీ గారి స్ఫూర్తిని కొనసాగించాలనే ప్రతిజ్ఞ చేశారు.

# బీసీ డిక్లరేషన్ కు ప్రభుత్వంకట్టుబడిఉండాలి..



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 11 హైదరాబాద్ బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ డిక్లరేషన్ అమలుకై ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు నిండిన సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు నల్ల కండువాలతో నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ.గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఆ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు చేసేందుకు అఖిలపక్ష బీసీ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేసి సంఘ నాయకుల సూచనలతో బీసీల అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన జెండాలు మారిన బీసీలకు ఒరిగింది ఏమీ లేదని ప్రతి బూర్జువా పార్టీ బీసీలను మోసం చేసింది తప్ప ఏ ఒక్క బూర్జువా పార్టీ కూడా బీసీలకు న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే పాలకులు పరిగణిస్తున్నారని, యువతకు స్వయ ఉపాధి కల్పిస్తామని గత ప్రభుత్వంతో పాటు ఈ ప్రభుత్వం కూడా ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులు ఎంపిక చేసి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకుండా మొండి చేయి చూపటం అత్యంత బాధాకరమని దేశంలో శక్తివంతమైన యువతను నిర్వీర్యం చేస్తే దేశం ఎలా ముందుకు పోతుందని ఆయన ప్రశ్నించారు.పట్టభద్రులైన ప్రతిబిసి యువతీ యువకులకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని బ్యాంకుతో సంబంధం లేని విధంగా ప్రభుత్వం నేరుగా రుణాలు అందించి యువశక్తిని ప్రభుత్వం ఉపయోగించుకొని వారికి అండగా నిలవాలని ప్రతి మండల కేంద్రంలో రైతు బజార్ మాదిరి బీసీ బజార్ ఏర్పాటు చేసి చేతివృత్తుల వారికి ఉచితంగా దుకాణాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను, బీసీ నేతలు ఛీకూరి అశోక్ మేకల సైదయ్య అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొత్తూరి బ్రహ్మాచారి కర్నే కృష్ణ శెట్టి శ్రీనివాస్ జక్కుల రమణ వేముల అఖిల్ రావినూతల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మన సాక్షి గోంతుక న్యూస్ //గండీడ్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని డిఎస్ఓ శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ% "రైతులు దళారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించాలి. ప్రభుత్వం రైతుల అగ్గిపుల్లలా కష్టించిన ధాన్యానికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు కట్టుబడి ఉంది" అని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో ఆశన్న, ఏఈఓ సమతతో పాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ముగిసిన ప్రముఖ కవి రచయిత అందెశ్రీ అంత్యక్రియలు...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 11 హైదరాబాద్ తన పాటలు రచనలతో యావత్ తెలంగాణ లో ప్రముఖ కవిగా రచయితగా పేరు సంపాదించుకున్న అందే శ్రీ అంత్యక్రియలు ముగిసాయి. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుండి ఘట్ కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. తార్నాక ఉప్పల్ మీదుగా ఘట్ కేసర్ లోని ఎన్ ఎఫ్ సి నగర్ వరకు వేలాది మంది ప్రజలు కవులు కళాకారులు మధ్య అంతిమయాత్ర సాగింది. మధ్యాహ్నం 1 గంటమధ్య ప్రభుత్వ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. సోమవారం ఉదయం అందెశ్రీ తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. అందెశ్రీ శరీరమంతా బిగిసుకుపోయి ఉందని గుండెపోటుతో మరణించి ఉంటారని వైద్యులు తెలిపారు.

# ఐబీఎస్ లో ఘనంగా ఎడ్యువిజన్ ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్ ఇంపాక్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ డే



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతాన్ పల్లి గ్రామ శివారులో గల ఐబీఎస్ కళాశాలలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఎడ్యువిజన్ ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్ ఇంపాక్ట్ అనే ప్రేరణాత్మక ప్యానల్ చర్చను నిర్వహించారు. ఈ కార్యక్రమం క్యాంపస్‌లో విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో క్లబ్ స్పీక్ అప్, క్లబ్ వెర్బా వివా సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా నికీల్ గుండా, భారత్ కుమార్ కక్కిరేని, డా. వినీతా పాండే, ఎల్వినా మెనెజెస్ పాల్గొన్నారు. చర్చకు ప్రొఫెసర్ శైలేంద్ర సింగ్ బిష్ట్ మోడరేటర్‌గా వ్యవహరించారు. విద్య రంగంలో జరుగుతున్న మార్పులను పరిశీలిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమీకరణం, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్%-%4 (నాణ్యమైన విద్య), ఇన్నోవేషన్ ఇన్‌క్లూజన్ వంటి అంశాలపై చర్చ జరిగింది. నికీల్ గుండా భవిష్యత్తులో కుతూహలం ఏఐ జర్నలిజం నైపుణ్యాలు అత్యంత ముఖ్యమని వివరించారు. భారత్ కుమార్ కక్కిరేని మాట్లాడుతూ విద్య అనేది అర్థవంతమైనదిగా, అన్వయాత్మకంగా ఉండాలని, కేవలం సిద్ధాంతాత్మక పరిమితులకు అతీతంగా ఉండాలని సూచించారు.డా. వినీతా పాండే మాట్లాడుతూ తరగతి గదికి వెలుపల నేర్చుకునే విద్య వాస్తవ విలువను పొందేది, అది సామాజిక సందర్భానికి అన్వయించుకున్నప్పుడే అని అన్నారు.ఎల్వినా మెనెజెస్ మాట్లాడుతూ విద్యార్థులను తమపై నమ్మకం పెంచుకోవాలని, విద్యనే విజయానికి నిజమైన మార్గమని ప్రేరేపించారు. చర్చను ముగిస్తూ ప్రొ. శైలేంద్ర సింగ్ బిష్ట్ ఇన్నోవేషన్ అనేది ఒక మనోభావం ఇన్‌క్లూజన్ దాని పునాది అని వ్యాఖ్యానించి విద్య యొక్క మార్పు శక్తిని ప్రతిపాదించారు.ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు చురుకైన భాగస్వామ్యంతో పాల్గొన్నారు. విద్య అనేది జీవితాంతం కొనసాగే ప్రయాణమని, దానిలో ఉద్దేశం అభివృద్ధి కలిసివుంటాయని వారు గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని అభిప్సా రజనందిని, కోనినికా డేబ్, చందు యెలూరి, ఆయుష్ బుబ్నా, ఆశిష్ కుమార్, యాషా కొచర్, అక్కెల కావ్య విజయవంతంగా నిర్వహించారు. ఆయోజకులు విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొ. మాధవి గరికాపర్తి క్లబ్ మెంటర్ ప్రొ. ముష్తాక్ హుస్సైన్ లకు మార్గదర్శకత్వం సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే క్లబ్ నజరియా నుండి జీవనరామ్ హంస్దా ఎస్. అర్విండ్ కృష్ణ లకు మీడియా కవరేజ్ ఈవెంట్ డాక్యుమెంటేషన్‌లో అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుక విద్యలో ఇన్నోవేషన్ ఇన్‌క్లూజన్ సమన్వయం జరిగితేనే వ్యక్తిగత సామాజిక మార్పు సాధ్యమని నమ్మకాన్ని మరింత బలపరుస్తూ ప్రేరణాత్మకంగా ముగిసింది.



# మహేశ్వరం మార్కెట్ కమిటీల వేలం

**( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 11:)**మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయంలోని ఐదు కమర్షియల్ షాపుల వేలంపాట ఈరోజు నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎఎంసీ మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య పర్యవేక్షణలో ఐదు షాపులు ప్రాకతీయంగా ఎన్నుకోబడ్డాయి.ఎంపికైన వారు %-%షాప్ నం.1 %-% నరసింహ గౌడ్ ( ఓసి),షాప్నం.2 %-% లాజర్ ( ఎస్సీ),షాప్ నం.3 %-% మల్లేష్ (ఓసి),షాప్ నం.4 %-% గోపాల్ నాయక్ (ఎస్సీ),షాప్ నం.5 %-% శ్రీకాంత్ ( బీసీ).ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వేలంపాట ద్వారా నెలవారీగా రూ.53,650 ఆదాయం రావడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ ఆదాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతుంది అని తెలిపారు.కార్యక్రమంలో డీ.డి.ఎం.ప్రసాద్ రావు (హైదరాబాద్),ఇబ్రహీంపట్నం సెక్రటరీ సంతోష్ కుమార్,మహేశ్వరం మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బోనకల్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సభ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి తనని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ 1888 నవంబర్ 11వ తేదీన సౌదీ లోని మక్కలో జన్మించారు, తరువాత కలకత్తా లో వారి తల్లిదండ్రులు స్థిరపడ్డారు. స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్.అతను బహుభాషా కోవిదుడు అరబీ,ఇంగ్లీష్,ఉర్దూ,హిందీ, పెర్షియన్,బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం కలిగినాడు.1912 లో మౌలానా ఉర్దూలో ఆల్ హిలాల్ అనే వార పత్రిక ద్వారా ముస్లింలలో విప్లవాత్మక భావాలను పెంపొందించడానికి ప్రారంభించారు.హిందువులు, ముస్లింల మధ్య ఐక్యతను కుదిరించడంలో ముఖ్యమైన పాత్ర వహించారు దానికోసం 1916లో ఆల్ బలఘ్ పత్రికను ప్రారంభించారు. ఖిలాఫత్ ఉద్యమం,సహాయ నిరాకరణ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహ ఉద్యమము ల్లో గాంధీజీ తో పాటు భారత్ జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ కు 1923 మరియు 1940 లో అధ్యక్షుడిగా పని చేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1947 నుంచి 1958 వరకు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటుపనిచేశారు.అతని కృషితో స్థాపించబడిన ప్రధాన సంస్థలు,యుజిసి,ఐఐటి,సీ ఐ ఇ.మౌలానా విద్య సమాజంలో మార్పు తీసుకురావడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం అని నమ్మేవారు.ఫిబ్రవరి 22 1958 సంవత్సరంలో మరణించారు.1992లో భారత దేశ అత్యున్నత గౌరవం భారతరత్న ప్రధానం చేయబడింది.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,అధ్యాపకులు రాజేంద్ర కుమార్,లక్ష్మీకాంతం, పద్మావతి,రామకృష్ణ,రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ,లైబ్రరీ యన్ ఎ.మోహన్,యు డి సీ మదర్ సాహెబ్,ఎల్ డి సి జస్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఐ కె పి నిర్మాణం కోసం ఎన్. టి. పి. సి. స్థలం పరిశీలించిన అధికారులు...

మన సాక్షి గొంతుక గోదావరిఖని ఫెర్టిలైజర్ సిటీ.ఎల్కలపల్లి చుట్టూ ఉన్నా ఎన్. టి. పి. సి. కంపెనీ ప్రభావిత గ్రామాల రైతులు పండించే పంటల గిట్టుబాటు కోసం అక్కడిక్కడే అమ్ముకునే విధంగా స్థానిక రైతులు మాజీ సర్పంచ్ రాజకుమార్ యాదవ్ పలు సార్లు అడగడం తో ఆయన ఎన్. టి. పి. సి. సంభందిత అధికారులకు వినతిపత్రలు సమర్పించగా వారు స్పందించి మంగళవారం నాడు ఎల్కలపల్లి ఊరి శివారు ఎన్. టి. పి. సి. కంపెనీ డ్యామ్ కు చెందిన స్థల పరిశీలన జరిగినట్లు స్థానిక ప్రజలు, రైతులు మాజీ సర్పంచ్ తెలిపారు. ఐ కె. పి. ఏర్పాటు చేయడం ద్వారా చుట్టూ ప్రక్కల ఉన్న రైతులు పండించిన పంటలను వేరే దూర ప్రాంతానికి వెళ్లి అమ్ముకోకుండా ఇక్కడిక్కడే అమ్ముకునే సౌకర్యం ఉంటుందని ఆశను వ్యక్తం చేసారు. తద్వారా రైతులకు రవాణా కలిసివస్తుందని, కొంత వరకు చిరు ఉపాధి దొరుకుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్. టి. పి. సి. అధికారులు, మాజీ సర్పంచ్ రాజకుమార్ యాదవ్ తో పాటు స్థానిక రైతులు, ప్రజలు ఉన్నారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రభుత్వ భూములను కొందరు భూ బకాసురులు కబ్జా చేస్తున్నారని,పరిరక్షించాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య మంగళవారం తహసిల్దార్ సునీత రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.అధ్యక్షులు మచ్చ జంగయ్య మాట్లాడుతూ మంగళ్పల్లి,చింతపల్లి గూడ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు జరుపుతున్నారని అన్నారు.ఈ సర్వే నెంబర్ల మీదుగా పోయే పులంద్రీ వాగులో కూడా రాళ్లు,రప్పలు మట్టి పోసి వాగును పూడుచుతున్నారని అన్నారు.మోకాపైకి సంబంధిత అధికారులను పంపించి అక్రమ ఇండ్ల నిర్మాణాలను నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకొని సర్వే చేయించి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ పాల్గొన్నారు.



### ఎరువులు పురుగులందులు విత్తనాలు చట్టాలకు
## లోబడి వ్యవహరించాలి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర రైతు వేదికలో ఎరువులు పురుగు మందులు విత్తనాల డీలర్లు మరియు సొసైటీ సీఈఓ లతో సమీక్ష సమావేశం మధిర సహాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ చట్టాలకు లోబడి పని చేయాలని సూచించారు. ఎరువులను పిఓఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని ఏ రోజుకు ఆరోజు స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.లైసెన్సులలో ఓ ఫాములు,పీసీలను ఇంక్లూడ్ చేసుకోవాలని సూచించారు.స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ప్రతి డీలరు లైసెన్సులను షాపులలో ప్రదర్శించాలని అలాగే నేమ్ బోర్డ్స్ పెయింట్తో రాయించాలని తెలిపారు. రాబోయే యాసంగిలో యూరియాని రైతుల యొక్క విస్తీర్ణం ప్రకారం జాగ్రత్తగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మధిర వ్యవసాయ అధికారి కె.సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారి జిష్ణు డీలర్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పల్లి పటేల్ గూడా గ్రామానికి చెందిన బోడిగే బుగ్గమ్మ భర్త చంద్రయ్య కు 60వేల రూపాయలు, మంచాల మండలం దాద్ పల్లి అనుబంధ గ్రామం వెంకటేశ్వర తండా కు చెందిన పలియా కళావతి భర్త రాజు కు 60వేల రూపాయల చెక్కులను టీపీసీసీ సభ్యులు అదిబట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ కుంట్ల ఉదయపాల్ రెడ్డి, లబ్ధిదారులు బుడిగ జంగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రజా కవి ప్రకృతి కవి డా. అందే శ్రీ కి ఘన నివాళులు

-బీఎస్పీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:బహుజన్ సమాజ్ పార్టీ తూర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు అధ్యక్షతన బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై అందే శ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీత రచయిత ప్రజా కవి ప్రకృతి కవి గా సుప్రసిద్ధులైన డా. అందే శ్రీ గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తూ పాఠశాల చదువు లేకుండానే రచయిత గా కొనసాగారని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అనే పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్న ఆయన ప్రజల మధ్య లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ వార్డు అధ్యక్షులు మీసాల రవి కుమార్, సీనియర్ నాయకులు భూతం రమణ, నరసింహ,వెంకటేష్ ,మల్లేష్ తదిరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

స్టేషన్ ఘన్పూర్/ చిల్పూరు, నవంబర్ 11, (మనసాక్షి గొంతుక): చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన ఎలకంటి వీరస్వామి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నేతలు మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగాఢ సానుభూతి తెలిపారు. మృతుని భార్య విజయ, కుమారుడు రవికిరణ్, తల్లి మల్లమ్మకు జనగామ జిల్లా నాయి బ్రాహ్మణ సహకార సంఘం నుండి 50 కిలోల బియ్యం, రూ 10,400 లు నగదు అందజేశారు. ఈసందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ కులవృత్తి చేసుకుంటూ జీవనం గడిపేవారు వారి కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శి జిల్లెల గణేష్, కల్వకురి ప్రభాకర్, సభ్యులు కెళ్ళవు లక్ష్మి నారాయణ, నడిగోటి వెంకటస్వామి, జూలూరి వేణు, అంగాల రాములు, కొత్తపల్లి సమ్మయ్య, నాగవెల్లి రాజు, ఎలకంటి సత్యనారాయణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలిగించిన
## వ్యక్తిపై కేసు నమోదు రిమాండుకు తరలింపు




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపొడు పోలీసు వారు రాత్రి పార్లపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పార్లపల్లి గ్రామానికి చెందిన మంటిపల్లి శేఖర్ తండ్రి లింగయ్య అనే వ్యక్తి మద్యం సేవించి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తుండగా ఎందుకు అలా చేస్తున్నావు అని పోలీసు వారు అడగగా వారితో దురుసుగా ప్రవర్తించి మరియు వారి విధులకు ఆటంకం కలిగించినందుకు మ%శీ%ట్టిపల్లి శేఖర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనైనది. కావున ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వారి విధులకు ఆటంకం కలిగించిన మరియు దురుసుగా ప్రవర్తించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయి అని గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు తెలియజేశారు.

## రైతులకు ఆయిల్ పామ్ పంట పై అవగాహన సమావేశం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం గుర్రంపోడులో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించే సమావేశాన్ని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, నల్గొండ ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ పామ్ యొక్క ప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి వివరంగా చర్చించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు ఫీల్డ్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ, "అయిల్ పామ్ తెలంగాణ రైతులకు వరం' అని ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. 1 లక్ష నికర ఆదాయం పొందవచ్చు అని, అంతేకాకుండా, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40-50 వేల రూపాయల వరకు పొందవచ్చు అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోంది. బిందు సేద్యం సబ్సిడీ (%ూజ% మరియు %ూ% లకు 100%, %ూజ% మరియు %దీజ% లకు 90%), దానితో పాటు మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీ నీ అందజేస్తుంది (మొక్కకి 20 రూపాయలు కడితే సరిపోతుంది). అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోంది. కాబట్టి రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని" ఆయన సూచించారు.ఈ సమావేశంలో శివ కుమార్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట చట్టం ఉన్న పంట అని ఎటువంటి దళారులు లేకుండా పతంజలి కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తుందని మరియు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే పంట అని అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో %ఖూజం% అధ్యక్షులు యాదవరెడ్డి మాట్లాడుతూ వరి పంటకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి నష్టం ఉండదని మరియు పంట మార్పిడి విధానం అవలంబించి అధిక ఆదాయం మరియు దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు.అదేవిధంగా గ్రామాని, పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు మీటింగ్ లో పాల్గొన్నారు.

# గొడుగుపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 11సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి వద్ద అటవీ ప్రాంతంలో సంచరిస్తూ గ్రామస్థుల్లో ఆందోళనలు సృష్టించిన చిరుత మృతిచెందింది. పశువులను



మేపుతున్న రైతు చందా బిక్షపతికి చిరుత ఎదురుపడగా, కేకలు వేయడంతో అది పొదల్లోకి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ తెలిపారు.చిరుత దాదాపు 5 సంవత్సరాల వయస్సు ఉందని, ఎక్కడో గాయపడి బలహీన స్థితికి చేరడంతో సహజంగానే మృతిచెందిందని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం బయోలాజికల్ పార్క్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులు, రైతులు అటవీ ప్రాంతం పరిసరాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా : వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులతో కలిసి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో "వయోవృద్ధులు ప్రపంచ కార్యచరణను నడిపించే మార్గదర్శకులు: మన ఆంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" నినాదంతో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన వారోత్సవాల ప్రారంభం, 13న ఆటపాటలు, వినోద కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న వయోవృద్ధుల హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామస్థాయిలో సర్పంచ్, ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు తమ పోషణ, ఇతర ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 14567 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన వారోత్సవాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వృద్ధులు పాల్గొన్నారు



## ప్రజా కవి డాక్టర్,అందే శ్రీ గారికి ఘన నివాళులు



జగిత్యాల జిల్లా నవంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ అందె శ్రీ అభిమానుల,ఆధ్వర్యంలో ప్రజా కవి డాక్టర్ అందె శ్రీ గారికి ఘన నివాళులు అర్పించారు.వారి అభిమానులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీత రచయిత,ప్రసిద్ధ కవి వాగ్గేయకారుడు డాక్టర్ అందె శ్రీ మరణం తెలుగు సాహిత్య ప్రపంచాన్ని శోకసంద్రంలో ముంచింది.ఆయన అకస్మిక మరణం పట్ల అయన లోటు ఎవరు తీర్చలేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య, కొండ్ర తిరుపతి అధ్యాపకులు,నరసాపురం రవీందర్,చెవులమాద్ది మల్లేష్, (వీఆర్వో) ఆవుల సత్యం, జేరిపోతుల కొమరయ్య,చౌటపెల్లి తిరుపతి,అంకం భూమయ్య, కలకోట సత్యం, నక్క విజయ్, చెవులమద్ది శ్రీనివాస్,మారం రాజశేఖర్, చెవులమద్ది గంగాధర్,బోనగిరి మల్లారెడ్డి,పొన్నగంటి రాజా రత్నం,చెవులమద్ధి సంతోష్, జనప వెంకటేష్, పర్ల పెల్లి నరేందర్,బోండ్ల నాగరాజ్, రేగుల జలంధర్, గంగాధర మధుసూదన్, ఎనగందుల శేఖర్, ఈడగోటి సురేందర్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల దోపిడికి బలైపోతున్న పత్తి రైతులు రైతాంగ సమస్యలను పరిష్కరించాలి.

తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్//ఐ.యఫ్.టి.యు జిల్లా నాయకులు గుగులోత్ పటేల్ తుఫాన్ తాకిడికి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని. ఐ.యఫ్.టి.యు ఖమ్మం జిల్లా నాయకులు గుగులోత్ పటేల్ మంగళవారం



నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యాపారస్తులు దళారులు రైతులను నిరుపాయ పరిస్థితిని ఆసరుగా తీసుకొని తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది రైతన్న దుస్థితి వర్ష భావ పరిస్థితుల్లో ఎడతెరిపిలేని వర్షాలతో పత్తి పంటకు తెగుళ్లు ముసురుకొని ఆశించిన దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది పత్తి విక్రయించాలనే పత్తి రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా మారింది మార్కెటింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు లైసెన్సు కలిగిన వ్యాపారస్తులు కనీసం మార్కెట్ యార్డులో పంట కొనుగోలు చేయాలని ఆదేశించిన దకాలాలు కనపడటం లేదు జీరో దందా చేసే వ్యాపారస్తులు మామూళ్లతో నోరు కట్టేస్తున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి నాణ్యత కలిగిన పత్తి క్వింటాకు ప్రభుత్వం ఏడు నుంచి 8000 రూపాయలు చెల్లిస్తుంది ప్రైవేట్ దళారులు 6000 నుంచి 6200 వరకు చెల్లిస్తున్నారు దీంతో రైతుకి కింటాకు 2000 రూపాయలు నష్టపోతున్నారని కనీసం పత్తి తేమ శాతాన్ని పరిసరించడం లేదని ప్రశ్నిస్తే తేమ సాకుతో పాటు తడిసిన పత్తి అంటూ నమ్మిస్తున్నారని వాపోయారు లేదంటే పత్తిని తీసుకెళ్లమంటూ దళారులు చెప్పడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు చేసేది ఏమీ లేక తప్పని పరిస్థితుల్లో దళారులకే విక్రమిస్తున్నారు రైతులకు పక్కా బిల్లులకు బదులు చిట్టి పై రాసిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు స్పందించి పత్తి పంటను మార్కెట్ యార్డ్ లోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటే కనీసం రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు పై అన్ని సమస్యల పరిష్కారం కై ఈనెల 13వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నాం ఈ ధర్నాకి రైతు సోదరులు మరియు కార్మికులు ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలని రైతు మరియు కార్మిక లోకానికి పిలుపునిచ్చార.




## బీఎస్పీ నాయకులు వద్దిగల్ల బాబును పరామర్శించిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులుఇబ్రామ్ శేఖర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న బిఎస్పి సీనియర్ నాయకులు వద్దిగల్ల బాబును పరామర్శించడానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు లోని వారి స్వగృహానికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ వచ్చి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, ఆరోగ్యపరంగా తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు గుండెల ధర్మేంధర్, గ్యార జగన్, పల్లాటి రాములు, దొడ్డి శ్రీనివాస్, కంబాల పల్లి శాంత, వంగాల కృష్ణ ప్రసాద్, మున్సిపాలిటీ నాయకులు పట్నం రమేష్ కురుమ, లపంగి రాజు, రంజిత్ కుమార్, రవి కుమార్, శీలం అంగద్ కుమార్, భూతం రమణ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సంఘానికి కుర్చీలు టేబుల్స్ పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండు మైలారం గ్రామానికి సంబంధించిన గ్రామ మహిళ సంఘ కార్యాలయానికి సూపర్వైజర్ జంగమ్మ ఆఫీసులో కుర్చీలు టేబుల్, జ్యూట్ బ్యాగులు లాంటి మౌలిక వసతులు కావాలని ఫౌండర్ బూడిద రామ్ రెడ్డి ని కోరగా మంగళవారం ఉదయం వాటిని అందజేయాలని ఫౌండర్ బూడిద రామ్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు సమాచారం అందించారు. ఫౌండేషన్ సభ్యులు వాటిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉప్పరిగూడ మాజీ ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి, దండుమైలారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంగ ఐలేష్ కురుమ, మాజీ వార్డు సభ్యులు మడుపు గోపాల్, జమ్మిడి శ్రీధర్ రెడ్డి, రేగు చింతల లింగం, నిట్టు బీరప్ప, పిడుగు సుమన్, టేకుమట్ల రమేష్, కొండ్రు బాల్ రాజ్, పోట్ల చెరువు స్వామి, గుండెమోని స్వామి, పొదుపు సంఘం సభ్యులు శోభ కళమ్మ జంగమ్మ శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లి మల్లన్న దేవాలయ ఉండి లెక్కింపు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లాలోని పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును తేదీ 11 నవంబర్ 2025 మంగళవారం రోజున చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి. 76 రోజుల లెక్కింపు హుండీ ఆదాయం నగదు 73,18,504/- రూపాయలు, మిశ్రమ బంగారం 80 గ్రాములు, మిశ్రమ వెండి 4 కిలోల 800 గ్రాములు, విదేశీ కరెన్సీ 21. హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి వెంకటేష్, పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్, సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, కాయిత మోహన్ రెడ్డి, మామిడాల లక్ష్మి పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టానుసార నిర్మాణాలు.. అధికారుల నిర్లక్ష్యం!

మన సాక్షి గొంతుక.శంషాబాద్ శంషాబాద్ మండల మున్సిపల్ పరిధిలో జీవో 111 నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని సిపిఐ పార్టీ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గతంలోనే మున్సిపల్ కమిషనర్, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల భూఆక్రమబద్ధీకరణ, పర్యావరణ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ మరియు మండల అధికారులు ప్రజా ఫిర్యాదులపై స్పందించకపోవడంతో పై అధికారులకు, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి హైదరాబాద్‌లోని సంబంధిత శాఖలకు అధికారిక ఫిర్యాదు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు పాల్గొన్నారు

# భారతదేశ విముక్తికి మాస్ లైన్ ( ప్రజాపంథా) పోరాటాలే మార్గం



తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్//ప్రాణం ఎంతో విలువైనది. జీవితం అత్యున్నతమైనది తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారని తమ కృషి, త్యాగం ఫలించి ఈ దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని కలలుగన్న వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం, నక్సల్ బరి, దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళ గోదావరి లోయ పోరాటాలలో ఎంతోమంది ఉన్నతమైన త్యాగాలు చేసి. ప్రజలకు భూమి హక్కులు సాధించి పెట్టాలని ప్రజలలో సామాజిక విప్లవం చైతన్యం రగిలించాలని సమరశీలతను సమాజానికి అందించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు రేపాకుల శివలింగం అన్నారు. అమరవీరుల వారోత్సవాల భాగంగా తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామంలో సుంచు భిక్షం అధ్యక్షతన జరిగిన అమరవీరుల సభలో శివలింగం పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న). డివి కృష్ణ. జార్జి రెడ్డి. శ్రీపాద శ్రీహరి. మండడి సత్తిరెడ్డి ( విక్రమ్ అన్నా.) సత్యనారాయణ సింగ్. మాదాల నారాయణస్వామి. దొరన్న. ధర్మన్న. ఎల్లన్న. భోగ శ్రీరాములు. చింతా లక్ష్మి. కోటన్న. బాటన. సురేష్ అన్న. కాను సన్యాల్. రామ నరసయ్య. చంద్రశేఖర్. కందాల నరసింహారెడ్డి. ముస్లిం అమరవీరులు. లింగన్న. కట్ట నరసింహారెడ్డి. ఏనుగు అప్పయ్య . రాయల నాగేశ్వరరావు. రాయిండ్ల గురవయ్య.ఎందరో పోరాడే అమరులయ్యారని వారి అమృత్వాన్ని ఎల్లవేళలా గుర్తుండేలా వారు త్యాగాలు ఉన్నాయని ఆయన అన్నారు. అమరులు తమ సోషలిస్ట్ స్వప్నాలను మన భుజం మీద పెట్టి వెళ్లారని వారి త్యాగపు జాడలు మనం నడిచే దారులను పట్టి చూపిస్తున్నాయని ఆ దారిలో నడుద్దామని. అదే త్యాగ జీవులకు నిజమైన నివాలని శివలింగం అన్నారు ఈ కార్యక్రమంలో సుంచు వెంకన్న. సుంచు పేద బిక్షం. పిచ్చయ్య. భద్రయ్య. విగ్నేష్. కృష్ణ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# బోనాల గ్రామంలో రైస్ మిల్లును పరిశీలించిన ఎమ్మార్వో

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 11 చేగుంట మండలం బోనాల గ్రామంలో ఉన్నటువంటి భారతీ రైస్ మిల్లు పరిశీలించిన చేగుంట ఎమ్మార్వో శివప్రసాద్. ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వదు. ఇక్కడికి వచ్చిన లారీలను తొందరగా సెంటర్లకు పంపి ఇవ్వాలి. ఇక్కడ లేబర్ ని ఎక్కువ పెట్టుకోండి లోడింగ్ అన్లోడింగ్ ఇబ్బంది కలగకుండా చూసుకోండి అని అన్నారు పలు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జై భారత్ రెడ్డి సర్వేయర్ రవీందర్ రైస్ మిల్లు యజమాని పాల్గొన్నారు


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలం జూపడ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ మహిళా సంఘాలు రైతు సమయాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు ఐక్యత సెంటర్ ద్వారా రైతుల పంట నమోదుకు వ్యవసాయ పరికరాలు వినియోగం సబ్సిడీ పథకాలు మరియు కిసాన్ యాప్ వంటి డిజిటల్ సేవలు సులభంగా అందుబాటులోకి రానున్నయని తెలిపారు. అలాగే గ్రామీణ మహిళలు ఆత్మ నిర్భరత కలిగించే స్వయం సహాయక సంఘాల కార్యకర్త ద్వారా విస్తరించాలని సూచించారు గ్రామంలోని రైతులు మహిళా సంఘాలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కూసుమంచి డివిజన్ వ్యవసాయ అధికారి ఎం సతీష్, తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి, ఆర్ ఐ లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం, కలకోట సంపత్ కుమార్ ఐకెపి సిసి ఐకెపి వివోఏ వసంత గ్రామ పెద్దలు పి లక్ష్మారెడ్డి,శ్రీనివాసరెడ్డి, నరేష్,విష్ణు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా : ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పి.ఎం.జె.జె.బి.వై., సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పి వి ఎస్ ఎన్ కుమారి, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వై.రమేష్. పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిభట్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: వాహనదారులు సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆదిభట్ల సీఐ రవికుమార్ హెచ్చరించారు. ఈ మేరకు రాచకొండ సీపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ఆదిభట్ల సీఐ బి.రవికుమార్ ఆధ్వర్యంలో ఆదిభట్ల ప్రధాన కూడలిలో పోలీసులు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపిన ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే, అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని ఒకవేళ మైనర్లు వాహనాలు నడిపే సమయంలో పోలీస్ సిబ్బందికి చిక్కితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పదని ఆయన సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేయడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తమ దృష్టికి వచ్చిందని, ఇక నుండి రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. త్రిబుల్ సవారితో పాటు మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ అధిక స్పీడ్ తో కొంతమంది యువకులు ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని, వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. రోడ్లపై ఇష్టమైన రీతిలో ఆటోలు ద్విచక్ర వాహనాలు రోడ్లపై నిలుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఇకపై అలాంటి వారిపై చర్యలు తప్పు అని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు చూపించాలని ఆయన తెలిపారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. నూతన వ్యక్తులు, అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని చెప్పారు. అదేవిధంగా వాహనాలను మైనర్లకు ఇవ్వద్దని వారికి ఇచ్చినట్లయితే ప్రమాదం జరిగే అవకాశాలుంటాయన్నారు. దీనివల్ల మైనర్ తో పాటు వాహన యజమానిపై కూడా కేసు నమోదు అవుతాయని తెలిపారు. కేసుల కారణంగా వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వెల్లడించారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉంచేందుకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు ఎస్.వెంకటేష్, డి. వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## అడవి పంది ఢీకొని యువకుడికి
# తీవ్ర గాయాలు



మన సాక్షి గోంతుక// గండీడ్ ప్రతినిధి:గండీడ్ మండల పరిధిలోని సల్కెర్ పేట్ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కోస్గీ నుండి పని ముగించుకుని గార్లపాడు వస్తుండగా వెంకటేష్ (25) అనే యువకుడి ద్విచక్ర వాహనాన్ని అంతర్గంగా రోడ్డుదగ్గర అడవి పంది అకస్మాత్తుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అతని కుడి కాలు విరిగినట్లు సమాచారం. వెంటనే విషయం తెలుసుకున్న స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. 108 సిబ్బంది ఈఎంటి జానమ్మ, పైలట్ అక్బర్ సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లోనే ప్రథమ చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అడవి జంతువుల సంచారం పెరిగిన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## శాంతినగర్ 23వ డివిజన్లో మైనారిటీ కాలేజీలో
# మైనారిటీ వెల్ఫేర్ డే సందర్భంగా

మన సాక్షి గొంతుక గోదావరిఖని గౌతమ్ నగర్. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా మంగళవారం వారి జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మైనారిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ మరియు కాంగ్రెస్ ఇరవై మూడవ డివిజన్ ఇన్చార్జి బెంద్రం సునీత రాజిరెడ్డి గారు 23వ డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాల గురించి వారు చేసినటువంటి విద్యా విధానంలో అనేక కృషి అభివృద్ధి చేయుట కొరకై పనుల గురించి పిల్లలకు తెలియడం జరిగింది అలాగే ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులను వారికి ప్రోత్సాహంగా ప్రైసెస్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాటు చేయడం జరిగింది . మైనారిటీ కాలేజీ పిల్లలందరూ ఉన్నత స్థానంలో ఉండాలని చాలా చక్కగా చదువుకొని పేరు తెచ్చే విధంగా విద్యార్థులు ఉండాలని సూచించడం జరిగింది



# అనాథ యువకుడికి
# గ్రామ యువత చేయూత

మన సాక్షి గోంతుక న్యూస్// గండీడ్ ప్రతినిధి: గండీడ్ మండలం కొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అశోక్ తండ్రిని గతంలో కోల్పోయి, ఇటీవల తల్లి శంకరమ్మ మరణంతో పూర్తిగా ఒంటరిగా మిగిలిపోయాడు. ఆర్థిక ఇబ్బందులతో, జీవనోపాధి కోసం కూడా కష్టాలు పడుతున్న విషయం తెలిసిన గ్రామ యువత మానవత్వాన్ని చాటారు. స్వచ్ఛందంగా నిధులు సేకరించి అశోక్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధలో ఉన్న అశోక్‌కు ఈ చేయూత కొంత ఊరటనిచ్చింది. గ్రామ సమస్యలపై ఎప్పుడూ ముందుండే యువకులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైగర్ రవీంద్ర, శ్రీశైలం గౌడ్, బోయిని శ్రీనివాసులు, బోయినకుంట కేశవులు, తిరుపతయ్య, రాములు, శ్రీనివాసులు, గణేష్, ఆంజనేయులు పాల్గొన్నారు. గ్రామ యువత సేవా స్ఫూర్తి గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది.

## కార్మిక హక్కుల కోసం సమరశీల
# పోరాటాలకు సిద్ధం కావాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమలపల్లి మోహన్ రావు.




తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్//కార్మిక హక్కుల సాధన కోసం సమరశిల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమల్లపల్లి మోహన్ రావు పిలుపునిచ్చారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో సిఐటియు మండల నాయకురాలు ఇవ్వి పద్మ అధ్యక్షతన జరిగిన సిఐటియు ఎనిమిదో మండలం మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మోహన్ రావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు, సాధించుకున్న హక్కులను మనకు కాకుండా చేస్తున్నారని 44 చట్టాలను నాలుగు కోళ్లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, అందుకే కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు కార్మికులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొండిచే చూపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో 64 కోట్ల మంది కార్మికులు ఉన్నారని వారి శ్రమతోనే దేశం అభివృద్ధి అవుతుందని ఆయన గుర్తు చేశారు. అలాంటి కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిచయంలో పెడుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ మహాసభ ప్రారంభోత్సవ సిఐటియు జెండాని సిఐటియు మండల సీనియర్ నాయకురాలు నాయిని పద్మ గారు ఆవిష్కరించారు. ఈ మహాసభ సందర్భంగా 10 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.... నూతన మండల కన్వీనర్ గా వశపొంగు వీరన్న, సభ్యులుగా పద్మా,సారిక, శ్వేత, జయమ్మ, మంజుల ఎస్.కె పాషా ఎస్కే బషీర్ ఉప్పలయ్య సంగయ్య కొమురవి పద్మ ఉపేంద్ర ఉప్పమ్మ మల్సూరు అంజయ్య ఉపేందర్ ఆంజనేయులు నాగేంద్ర లతా సైదమ్మ మౌనిక సరస్వతి శాంతమ్మ అశోక్ ఉపేందర్ లింగయ్య తో 27 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మరో 110 మంది పాల్గొన్నారు..

# భాగ్యలక్ష్మి కాటన్ బిల్లును సందర్శించిన
# వ్యవసాయ సంచాలకులు ఎం సతీష్

తిరుమలాయపాలెం నవంబర్ 11 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజి సమీపంలో ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లును కూసుమంచి డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎం సతీష్ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లులో జరుగుతున్న పత్తి కొలుగోలు ప్రక్రియను పరిశీలించి పత్తి తేమశాస్త్రం 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండింది కే ప్రభుత్వం కెపాసికిసాన్ యాపను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు ఈ అప్ ద్వారా రైతులు తమ పత్తి వివరాలను నమోదు చేసుకోవడం తేమశాస్త్రం బరువు మార్కెట్ ధరలు కొనుగోలు కేంద్రాల సమాచారం అంటే అంశాలను పారదర్శకంగా ఇంటి నుంచి తెలుసుకోవచ్చని తెలిపారు. రైతులను యాపు యొక్క ఉపయోగం ద్వారా సరైన ధర పొందే అవకాశం పెరుగుతుందని కొనుగోలు ప్రక్రియలో దళారుల దృశ్యం తగ్గుతుందని ఆయన వివరించారు అలాగే రైతులు తేమ శాతం పరీక్షలు కచ్చితంగా ఇంటి వద్దనే చేయించుకునేలా ఇప్పుడు ఏ ఇవాళ ద్వారా అందుబాటులోకి వచ్చిందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పత్తి శాతాన్ని ఇంటి వద్దనే తెలుసుకొని కపాస్ కిసాన్ యాప్ ద్వారా మీ వద్ద ఉన్న పత్తిని నమోదు చేయించుకుని ఓటీపీ వచ్చిన తర్వాతనే పత్తి మిల్లుకు తీసుకు వెళ్లే విధంగా అందుబాటులోకి ఈ యాప్ను తీసుకొచ్చామని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ పత్తిని నాణ్యమైన ధర వచ్చేంతవరకు తమ ఇంటి వద్ద నుండి అన్ని రకాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినిగా పరుచుకోవాలని సూచించారు.